రాగం: యమన్ కల్యాణి

తాళం: తిశ్ర ఆది

వేడుకొందామా వేంకటగిరి వేంకటేశ్వరుని

1. ఆమటి మ్రొక్కులవాడే ఆదిదేవుడే వాడు
   తోమని పళ్యాలవాడే దురిత దూరుడే

2. వడ్డికాసులవాడే వనజనాభుడే పుట్టు
   గొడ్డ్రాండ్రకు బిడ్డలిచ్చే గోవిందుడే

3. ఎలమి కోరిన వరాలిచ్చే దేవుడే వాడు
   అలమేల్మంగా వేంకటాద్రినాధుడే